నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు 9





# బాబ్బాబు దరఖాస్తు చేసుకోండి....!

▶▶ మద్యం టెండర్లకు స్పందన కరువు ▶▶ కొత్త కిక్కుకు ముందుకు రాని వ్యాపారులు ▶▶ జిల్లాలో మందకొడిగా సాగుతున్న దరఖాస్తు స్వీకరణ ▶▶ 249 మద్యం షాపులకు ఇప్పటి వరకు వచ్చినవి1,039 దరఖాస్తులే ▶▶ దరఖాస్తుల స్వీకణకు ఇక మిగిలింది ఏడు రోజులే, 18తో ముగియనున్న గడువు ▶▶ 23న లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు ▶▶ గత పాలసిలో 21,615 దరఖాస్తులు, రూ.432.30 కోట్ల ఆదాయం

**జిల్లాలో మద్యం షాపులు, ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలు**

| ఎక్సైజ్ స్టేషన్ | షాపులు | దరఖాస్తులు |
|---|---|---|
| శంషాబాద్ | 40 | 227 |
| శేరిలింగంపల్లి | 44 | 475 |
| చేవెళ్ల | 27 | 40 |
| సరూర్‌నగర్ | 32 | 105 |
| హయత్‌నగర్ | 28 | 95 |
| ఇబ్రహీంపట్నం | 19 | 25 |
| మహేశ్వరం | 14 | 35 |
| ఆమనగల్లు | 17 | 19 |
| షాద్‌నగర్ | 28 | 18 |

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : మద్యం టెండర్లకు స్పందన కరువైంది. కొత్త కిక్కుకు వ్యాపారులు ఆసక్తి చూడం లేరు. మద్యం షాపులకు మందకొడిగా టెండర్ల ప్రక్రియ సాగుతుంది. టెండర్లు వేసేందుకు వ్యాపారులు ముందుకు రాక పోవడంతో టెండర్ ప్రకియ బోసిపోతుంది. ప్రస్తుతం ఉన్న మద్యం షాపుల గడువు నవంబర్ 30తో ముగియనుంది. రెండేళ్ల కాలానికి (2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు) అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. గడువు సమీపిస్తున్నా వ్యాపారుల నుంచి స్పందన కరువైంది. గతంతో పోల్చితే ఈ సారి భారీగా దరఖాస్తులు తగ్గాయి. విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. చివరి రెండు రోజులపైనే అబ్కారీశాఖ అశలు పెట్టుకుంది.

రంగారెడ్డి జిల్లాలో సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్‌లు ఉండగా మొత్తం మొత్తం 249 మద్యం షాపులు ఉన్నాయి. మిగతా 2లో



## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి శనివారం పరిశీలించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా ఆయన ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీల్‌తో పాటు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు ఇతర ఎన్నికల సామాగ్రి, ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట రాజేంద్రనగర్ తహసీల్దారు, వేర్‌హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం...

**-రేపటి ప్రజావాణినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11): వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావొచ్చని తెలిపారు.

### తాండూరు సెగ్మెంట్‌లో

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...

▶▶ అడ్డొస్తే తన్నుడే,గుద్దుడే ▶▶ ఇసుక మాపియా ఇచ్చే "ఎంగిలి మెతుకులకు "ఆశ పడుతున్న కొందరు అధికారులు ▶▶ ఇసుక తొట్టి గ్యాంగ్‌కు సపోర్ట్ చేస్తున్న కొందరు నేతలు ▶▶ ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకోవాలి అని పలువురి డిమాండ్



తాండూర్ ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 11 ): తాండూరు నియోజకవర్గంలో మాఫియా ఆగడాలు ఆగడం లేదు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డు తగిలిన పోలీసుల మీదే గొడవకు యత్నించిన ఉదంతం వెలుగులోకీ వచ్చింది. బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ ప్రాంతంలో ఇసుక అక్రమంగా రవాణా అవుతోందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో బషీరాబాద్ పోలీసు సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలిస్తుండగా మార్గ మధ్యలో పోలీసులతో ట్రాక్టర్ ఓనర్ ఘర్షణకు దిగారు. మిగతా 3లో



## నేడు పల్స్ పోలియో.. చుక్కల్లో ఆరోగ్యం, భవిష్యత్తు

**-జిల్లాలో 5.24 లక్షల చిన్నారులకు చుక్కలు - అన్ని ఏర్పాట్లు పూర్తి : డీఎంహెచ్ఓ డాక్టర్. సీ.ఉమా గౌరి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 11): జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం నేడు ఘనంగా ప్రారంభమవుతోంది. పోలియో రహిత సమాజం నిర్మాణం లక్ష్యంగా వైద్య, ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే లో భాగంగా ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి బూత్‌లో ఉదయం నుంచే ప్రారంభమవుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. సీ.ఉమా గౌరి తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ సీ. ఉమా గౌరి మాట్లాడుతూ, "జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల 5,24,973 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలియో మోతాదులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి. ప్రతి బూత్ వద్ద సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో మోతాదు మిస్ కాకుండా చర్యలు



తీసుకున్నాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమం కోసం 1,125 పోలియో బూత్‌లు, 31 మొబైల్ టీములు, అలాగే 31 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, వాలంటీర్లు, సహాయక సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. మిగతా 3లో

# వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11 ) : జోనల్ లెవెల్ అండర్ 14 వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన యాచారం మండల కేంద్రంలోని నంది వనపర్తి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను కాంగ్రెస్ యువజన నాయకుడు కొంగరి లింగం ఘనంగా సన్మానించారు. శనివారం రోజు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గెలుపొందున విద్యార్థులకు, పి ఈ టీ శ్రీనివాస్ కు కొంగరి లింగం శాలువాలు కప్పి అభినందన శు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి- కొంగరి లింగం

భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగం మాట్లాడుతూ... నంది వనపర్తి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం గొప్ప పరిణామంగా అభివర్ణించారు. తాము విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచి వాలీబాల్ క్రీడలో తమ పాఠశాల ముందంజలో ఉందని, ఆ యొక్క క్రీడా స్ఫూర్తితో ఎంతోమంది పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. ఇలాగే నైపుణ్యంతో ఆటలు ఆడి, పాఠశాల పేరు, గ్రామ పేరు జాతీయస్థాయిలో నిలబెట్టాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. 46 టీం లతో పోరాడి, రెండవ స్థానం గెలుచుకోవడం విద్యార్థుల పోరాట పటిమ ను తెలియచేస్తుందని అన్నారు. ముమ్ముందు ఇలాగే ప్రయత్నం చేయాలని, భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ నాయక్, వెంకటేశం, వెంకట్ రెడ్డి, రమేష్, ఉపాధ్యాయనీలు, గ్రామస్తులు, కొండాపురం శివకుమార్, పంది దశరథ, ముచ్చర్ల గణేష్ పాల్గొన్నారు.

# బిసిలకు వచ్చే రిజర్వేషన్ల ను అగ్రకులాలు అడ్డుకోవడం సరికాదు

### - గుఱ్ఱం పల్లి బి సి సేన అధ్యక్షుడు పెద్ద కు ర్వ రమేశ్

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టో బర్:10): శుక్రవారం నాడు బి సి సేన ఆధ్వర్యంలో ధర్నా అనంతరం విలేఖర్ల సమావేశంలో గుఱ్ఱం పల్లి బి సి సేన అధ్యక్షుడు పెద్ద కు ర్వ రమేశ్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ జరిపిన కుల గణ న జరిపిన అనంతరము బి సి లకు 56. శాతం వాట వచ్చేది. కాని ఇప్పటి ప్రభుత్వం బి సి లకు కేవలం 42. శాతం తో అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత గవర్నరు ఆమోదం కొరకు ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పంపించారు. అట్టి ఫైలును గవర్నర్ అమొదించకుండ అగ్రకులాలు అడ్డుకోవడం సరికాదు అని రమేశ్ తెలిపారు. ఆగ్రకుల నాయకులు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది.



కాని ఇప్పటి కైన అగ్రకులలవారు బి సి లకు వచ్చే 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. అలా లేని యెడల మా బి సి లు అందరూ కలిసి కట్టుగా రాష్ట్ర బి సి నాయకుల పిలుపు మేరకు ఈ నెల 14 న రాష్ట్ర బందుకు పిలుపునిచ్చారు. ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బందును విజయవంతం చేయాలని అన్ని గ్రామాల లో నీ బి సి లకు పిలుపు నిచ్చారు. మా బి సి లకు వచ్చే వాట మాకు న్యాయం జరిగే వరకు అన్ని వ్యాపార సంస్థలు బందు విజయవంతం చేయాలని రమేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న కు ర్వ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో వెనుకబడ్డ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : అన్ని రంగాల్లో వెనుకబడ్డ బీసీ కులాలకు 42% రిజర్వేషన్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి ఆశ చూపి లాక్కున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లి గట్టి వాదనలు వినిపించి పోరాడాలన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే బీసీ ఎజెండా తప్ప వేరే మార్గం లేదని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రాష్ట బడ్జెట్ లో ప్రతి సంవత్సరం రూ. 20, 000 కోట్ల కేటాయింపు తదితర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి ని నీరు పించుకోవాల ఆయన సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఉన్న మంత్రి పదవులు, కార్పొరేషన్స్ ఛైర్మన్ల బడ్జెట్ లో నిధుల కేటాయింపు మాత్రం తన సామాజిక వర్గం ఆధిపత్య కులాల వర్గలకు పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు .బీసీ సమాజం మీద రేవంత్ రెడ్డికి ఏ మాత్రం గౌరవం, ప్రేమ లేదనీ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బీసీ లు ఇప్పటికైనా రాజ్య అధికారం కోసం ఉద్యమించాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో బీసీ నాయకులు కొండల్ యాదవ్, మహేష్, శ్రీనివాస్, గణేష్, సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌జాల్ సహాదేవి సముద్రం చెరువు నీటిని ఆయకట్టు రైతులకు విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామంలోని సహదేవి సముద్రం చెరువు నీటిని ఆయకట్టు రైతులకు విడుదల చేయాలని తలకొండపల్లి తహసిల్దార్ రమేష్ కు వెల్‌జాల్ గ్రామ రైతులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సంవత్సరం వర్షాలు రైతులకు అనుకూలంగా కురవడంతో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలు సంవృద్ధిగా సాగు అవ్వడంతో పాటు కుటలు, చెరువులలో నీటిమట్ట పెరగడం జరిగిందని, వచ్చె యాసంగి వరి పంటల సాగుకు ఆయకట్టు రైతులకు నీరు వదలడంతో రైతు మంచి దిగుబడులు సాదించి ఆర్థికాభివృద్ధి సాదించడనికి అవకాశం ఉన్నందున రైతులకు సాగునీటిని అందించాలని తహసిల్దార్ రమేష్‌ను కోరడం జరిగింది. అనంతం రైతులతో కలిసి సహదేవి సముద్రం చెరువును తహసిల్దార్ రమేష్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి మల్లి కేడి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, అరీఫ్, టి కృష్ణయ్య గౌడ్, ఎం. బుచ్చయ్య, ఆర్ జంగయ్య, ఏం అంజయ్య, టి సత్యనారాయణ గౌడ్, వద్దే వెంకటయ్య, ఎం కృష్ణయ్య, ఏ. నిరంజన్ గౌడ్, చీపురి కృష్ణయ్య, వట్టెల చంద్రయ్య, పులిజాల నర్సింహ, పులిజాల విష్ణు, బాల్ చెన్నయ్య, గడ్డం రాములు, ఎండి యూసుఫ్, బి వెంకటయ్య, బి బాలస్వామి, కల్వకోల్ పాపయ్య, పులి జాల రామచంద్రయ్య, దుబ్బ నరేష్, అదేవిధంగా మాదాయపల్లి, ఇస్రాయపల్లి, చెన్నంపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాబ్బాబు దరఖాస్తు చేసుకోండి....!

**మొదటిపేజీ తరువాయి...** శంషాబాద్ పరిధిలో 111 మద్యం షాపులు, సరూర్‌నగర్ పరిధిలో 8 మద్యం షాపులున్నాయి. గత నెల 26వ తేది నుంచి అక్టోబరు 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 249 మద్యం షాపులకు ఇప్పటి వరకు 1,039 దరఖాస్తులే వచ్చాయి. ఎక్సైజ్‌శాఖ అంచనాలకు బిన్నంగా దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉంది. ఈ పరిస్థితికి అనేక రాజకీయా ఆర్థిక కారణాలతో పాటు ఇతర కారణాలు కూడ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు ఫీజును ఈ సారి రూ. 3 లక్షలకు పెంచారు. ఈ మొత్తం లైసెన్స దక్కినా.. దక్కక పోయినా? తిరిగి చెల్లించరు. దరఖాస్తు దారులపై ఈ అదనపు ఆర్థిక భారం పడటం కూడా స్పందన తగ్గడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. అలాగే భూ విక్రయాలు తగ్గిపోవడం.. చేతిలో ఆశించిన స్థాయిలో డబ్బు లేకపోవడం, నిర్వహణ ఖర్చులు రెట్టింపు క ఆవడం వంటివి మద్యం టెండర్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తెలంగాణలో అత్యధిక మద్యం అమ్మకాలు జరిగే రంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవడం ఎక్సైజ్‌శాఖను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గతంతో పోలిస్తే ఈ సారి కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపుల సంఖ్య పెరిగింది. లైసెన్స ఫీజు కూడా గతం కంటే లక్ష పెంచేశారు. దీనికి తోడు ప్రతి నెలా గుడ్‌విల్ పేరుతో వ్యాపారులు ఎక్సైజ్ శాఖ అధికారులకు భారీగా డబ్బులు చెల్లించుకోవాల్సి వస్తుందంటున్నారు. మద్యం షాపు దక్కించుకున్న వ్యాపారి గుడ్‌విల్ కింద లక్ష నుంచి రెండు లక్షల వరకు ఇచ్చుకోవాల్సి వస్తుందంటున్నారు. గత మద్యం పాలసీలో శంషాబాద్ సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలో మొత్తం 21,615 దరఖాస్తులు స్వీకరించారు. వైన్‌షాపుల దరఖాస్తులతో రూ. 432. 30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ సారి అబ్కారీశాఖకు ఆశించన మేరకు ఆదాయం వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. మద్యం టెండర్ల దరఖాస్తుల స్వీకరణకు గడువు ఇక మిగిలింది ఏడు రోజుల మాత్రమే. ఈనెల 23వ తేదినా లాటరీ పద్దతిన మద్యషాపులు కేటాయించనున్నారు.

# బిసి అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 11) : బి సి అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం ను శనివారం ఎల్ బి నగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సూరాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బి సి న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్ సీనియర్ న్యాయవాదులు నాయకులు దుగుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11)ః గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పరిష్కరిస్తామని మాజీ సర్పంచ్ లొంక శ్రీనివాస్‌గౌడ్, కందికొండ పద్మమ్మ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో ధర్మసాగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామనన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అనితారాజీరెడ్డి, నాయకులు కావలి రాజు, కావలి గణేష్, పులిపాటి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# చీర్యాలలో దొంగల బీభత్సం

- వాహనాలపై కన్నేసిన దొంగలు
- రాత్రి పహారా లేకపోవడంపై గ్రామస్థుల ఆవేదన
- సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు స్పందన

**కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 11):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామంలో దొంగల బీభత్సం కొనసాగుతోంది. రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



గత శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో గ్రామ యువకుడు కత్తి మధు తన అశోక్ లేలాండ్ వాహనాన్ని చీర్యాలలోని గాంధీ విగ్రహం సమీపంలో పార్క్ చేశాడు. అయితే మరుసటి రోజు శనివారం ఉదయం వచ్చి చూసే సరికి వాహనం బ్యాటరీ దొంగిలించబడినట్లు తెలిసి షాక్‌కు గురయ్యాడు.

ఇటీవలి కాలంలో గ్రామంలో ఇలాంటి దొంగతనాలు పెరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. "రాత్రిపూట పెట్రోలింగ్ లేకపోవడంతో దొంగలు నిర్భయంగా తిరుగుతూ, ఇలాంటి చర్యలకు పాల్పడుచున్నారు. కనుక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై కీసర సీఐ అర్కపల్లి ఆంజనేయులు స్పందిస్తూ – "గ్రామస్థుల నుంచి వచ్చిన సమాచారం మేరకు దర్యాప్తు ప్రారంభించాం. గ్రామ పరిధిలో రాత్రి పహారా బలోపేతం చేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చాం. బాధ్యులను త్వరలోనే గుర్తించి చర్యలు




తీసుకుంటాం" అని తెలిపారు.

గ్రామ భద్రత కోసం పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాండూరు సెగ్మెంట్‌లో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...

*మొదటిపేజీ తరువాయి...* జామ్లా నాయక్ తండాకు చెందిన చవాన్ శ్రీను పోలీసుల మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఏక్మె వాగు నుంచి ఓ ట్రాక్టర్ ఇసుక లోడ్‌తో దామర్ చేడ్కు చేరుకుంది. దీంతో ఆ ట్రాక్టర్ను పోలీసులు అడ్డుకున్నారు. ఇసుక ఎక్కడి నుంచి తెస్తున్నారని, ఎక్కడికి తరలిస్తున్నారని, పర్మిషన్ ఉందా వంటి అన్ని వివరాలను పోలీసులు అడిగారు. దీంతో ఆగ్రహించిన ట్రాక్టర్ డ్రైవర్.. మీకెందుకు వివరాలు చెప్పాలి..? వాహనానికి అడ్డ తప్పుకోండి అంటూ హెచ్చరించాడు. ప్రస్తుతం ట్రాక్టర్ డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడు. డ్రైవర్ను కేసులో నుండి తప్పించేందుకు రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో హాట్ టాపిక్గా మారింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకోసం ప్రభుత్వం లబ్ధిదారులకు ఇసుక తరలింపునకు సడలింపు ఇవ్వగా కొంతమంది వ్యాపారులు దానిని లైసెన్స్‌గా వాడుకుంటూ అక్రమ వ్యాపారానికి తెర తీశారు. ఇటీవల కురిసిన వర్షాలతో మార్కెట్‌లో ఇసుకకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. వాగుల్లో నీరు నిలవడంతో ఇసుక తీసేందుకు అడ్డంకిగా మారింది. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను మండలంలోని పలు వా గుల తీసుకొస్తూ.. కొన్ని ప్రాంతాల్లో డంప్ చేసి నగరంతోపాటు పలు ప్రాంతాలకు తరలిస్తూ డబ్బును ఆర్జిస్తున్నారు. ఇందుకు వారికి కొందరు అధికారులు, అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఇసుక అక్రమ వ్యాపారులకు పోలీసులూ సహకరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. కొత్లాపూర్, మంతంగోడ్, దామర్చేడ్, ఎక్మై, వంటి ప్రాంతాల్లో ఉన్న వాగుల నుంచి ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సేకరించి.. ఒక్క చోట డంప్ చేసి బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కి రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో జిల్లాలో ఇసుక అక్రమ వ్యా పారం మూడు పువ్వులు%ొ%ఆరుకాయలుగా సాగుతున్నది. అయితే ఇది ఇలా ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో. ఇందర్ చెడు గ్రామంలో. అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్ ని అడ్డుకునే ప్రయత్నంలో విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ ఈ కాలు విరగడం అందరికీ తెలిసిన విషయమే. అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా ట్రాక్టర్లకు ఎదురుపడితే గుద్దడమే వాళ్లకు తెలిసిన విద్య. అని పలువురు ఆరోపిస్తున్నారు.

# నేడు పల్స్ పోలియో.. చుక్కల్లో ఆరోగ్యం, భవిష్యత్తు

*మొదటిపేజీ తరువాయి...*

నేడు అన్ని బూత్‌ల వద్ద పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. అనంతరం అక్టోబర్ 13 నుండి 15 వరకు ఇంటింటికీ వెళ్లి పోలియో మోతాదు పొందని పిల్లలకు చుక్కలు వేయనున్నారు. "పిల్లలు ఇంట్లో లేకపోవడం వల్ల మిస్ అయ్యే పరిస్థితులు రాకుండా, ప్రతి ఇంటిని సిబ్బంది సందర్శిస్తారు" అని ఆమె చెప్పారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని డాక్టర్. ఉమా గౌరి పిలుపునిచ్చారు. "తల్లిదండ్రులు తమ పిల్లలకు చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం చేయరాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలి. పోలియో రహిత సమాజం కోసం అందరం కలిసి కృషి చేద్దాం" అని సూచించారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ, విద్యా, సంక్షేమ శాఖలు, మెప్మా, మరియు స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్.సీ. ఉమా గౌరి వివరించారు. అన్ని మండల స్థాయిలలో కూడా పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ప్రమాదకరమైన మాన్‌హోల్స్

- ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న నాగారం మున్సిపాలిటీ అధికారులు!
- సమస్య పరిష్కారం కోసం జేఏసీ డిమాండ్

**కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్, 11):**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో తెరిచి ఉన్న ప్రమాదకరమైన మాన్‌హోల్స్ ప్రజలలో తీవ్ర ఆందోళనకు దారితీశాయి. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ మాన్‌హోల్స్‌పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మండిపడింది.

శనివారం రోజు మధ్యాహ్నం ఒక గంట సమయంలో జేఏసీ సభ్యులు మున్సిపల్ ఆఫీస్‌లోని డీఈ అధికారికి ఫిర్యాదు చేశారు. సాయంత్రం వరకు పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ, రాత్రి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"ఆ మాన్‌హోల్ ఎంత లోతుగా, ప్రమాదకరంగా ఉందో చూడండి... చిన్న పిల్లలు లేదా వృద్ధులు పొరపాటున దానిలో పడితే పరిస్థితి ఏం అవుతుంది? దానికి బాధ్యత ఎవరు వహిస్తారు?" అని జేఏసీ సభ్యులు ప్రశ్నించారు.

ప్రజల ప్రాణాలను నిర్లక్ష్యం చేయడం మున్సిపల్ అధికారుల నిర్లజ్జమైన వైఖరిని బహిర్గతం చేస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు.

ఇప్పటికైనా నాగారం మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది.




# అధికార కాంగ్రెస్ పార్టీకి 42శాతం రిజర్వేషన్లపై చిత్త శుద్ధి, అవగాహనలేదు

- కాంగ్రెస్, బీఆర్ఎస్, పార్టీలు బీజేపీపై బురద చల్లడం మానుకోవాలి
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ వెల్లడి

**తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):** బీసీ రిజర్వేషన్ ప్రక్రియలో దొంగ దొంగ అంటే నేను కాదు నేను కాదు అన్నట్లుంది కాంగ్రెస్, బిఆర్ ఎస్ తిరు ఉందని వికారాబాద్ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి. వెంకట్ అన్నారు. రిజర్వేషన్ అమలులో బిజెపి పార్టీపై బురదజల్లే రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ తీరు ను వెంకట్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం జుంటుపల్లి వెంకట్ ఓ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ.. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు ప్రజలు హక్కులు సాధించుకునే విధంగా అతిపెద్ద రాజ్యాంగం మన దేశంలో ఉందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా రిజర్వేషన్ సాధన కోసం ఆర్టికల్ 9 ప్రకారం, తమిళనాడు రాష్ట్రంలో అమలు చేసుకున విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా శాసనసభ ద్వార ప్రయత్నాలు చేయాలని అన్నారు. అంతేగాని చిత్తశుద్ధి అవగాహన లేకుండా అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్ పార్టీలు బిజెపి పార్టీపై బురద చల్లడం తగదని హెచ్చరించారు. దేశంలో రాజ్యాంగం అందరికీ సమానమని రాజ్యాంగ బద్ధకంగా వెళితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు అందుకు బిజెపి పార్టీ దేశంలో అమలు చేస్తున్న ఆర్టికల్ 370 కానీ, త్రిపుల్ తలక్, గాని ఇలాంటివి ఎన్నో ఉన్నాయని ఉదాహరణ చెప్పుకొచ్చారు. రిజర్వేషన్ సాధన కోసం బిజెపి ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని అన్నారు.



# నేడు తాండూరుకు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రాక...

- పలు శుభాకార్యల్లో పాల్గొననున్న పైలెట్

**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):** తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేడు ఆదివారం నాడు తాండూరు రానున్నారు. తాండూరు టౌన్‌తో పాటు నియోజకవర్గంలోని వివిధ చోట్ల జరుగనున్న పెండ్లిలు, ఇతర శుభ కార్యక్రమాలల్లో రోహిత్ రెడ్డి పాల్గొనున్నారు. తాండూరుకు ఇటీవల కాలంలో తరచుగా పైలెట్ రోహిత్ రెడ్డి రావడంతో బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తాండూరుకు రోహిత్ రెడ్డి వస్తే ఆ కిక్కే సపరేట్‌గా ఉంటుంది అని ఆ పార్టీకి చెందిన నేతలు అంటున్నారు.రోహిత్ రెడ్డి వివిధ శుభాకార్యల్లో పాల్గొని మధ్యాహ్నం ప్రాంతంలో తన క్యాంప్ కార్యాలయం లో అందుబాటులో ఉంటారు అని క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# రోడ్డు ప్యాచ్ వర్క్ ప్రారంభించడం పట్ల మండల ప్రజల హర్షం...



**మోమిన్ పేట్ మేజర్ న్యూస్( అక్టోబర్11):** తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ కృషితో మోమిన్ పేట్ మండల కేంద్రం నుండి చీమలదరి గ్రామం వరకు గత పది సంవత్సరాల నుండి అధ్వానంగా మారిన రోడ్డు పరిస్థితిపై స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడానికి రోడ్డు ప్యాచ్ వర్క్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రోడ్ ప్యాచ్ వర్క్ సరి చేయడం పట్ల మండల ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్‌తాండలో వైభవంగా తుల్జాభవానీ విగ్రహప్రతిష్టాపనోత్సవాలు

- ఉత్సవాలలో భాగంగా రెండోరోజు ఆలయకమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం
- పూజలు, హోమంలో పాల్గొన్న ఆలయనిర్మాణదాతలు భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండలో ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతుల 10లక్షల రూపాయల ఆర్థికసహకారంతో నిర్మితమైన తుల్జాభవానీ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు రాజీవ్‌నగర్‌తాండవాసులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా రెండోరోజు శనివారం ఆలయ పూజారి మేరావత్ పంతునాయక్, వేదపండితులు మురుకుంట్ల శ్రీనివాస్‌శర్మ, మురుకుంట్ల వెంకటేశ్వరశర్మ, సాయిచరణ్ శర్మల మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం 9గంటల నుండి మండప పూజలు, మూలమంత్ర హోమం, మిహోస్నాపనం, సాయంత్రం మండప హోమాదులు, మూలమంత్ర హోమాదుల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ దంపతులు భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలుగావించారు. ఈ సందర్భంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ దంపతులను ఆలయకమిటి సభ్యులు, తాండనాయకులు గిరిజన ప్రత్యేక అలంకరణలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బికెఆర్ మాట్లాడుతూ భక్తిభావాల పెంపును కాంక్షించి రాజీవ్‌నగర్‌తాండలో తమ సొంత నిధులు పది లక్షల రూపాయలతో ఆలయ నిర్మాణంతో పాటు అమ్మవారి విగ్రహ మూర్తులను సమకూర్చినట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించే తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పలువురు నాయకులు హాజరవుతున్నట్లు వారు వివరించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయకమిటి సభ్యులు, తాండవాసులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి గిరిజన సంప్రదాయ నృత్యం చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, తాండవాసులు మేరావత్ రమేష్‌నాయక్, నర్సింహ్మనాయక్, హున్నానాయక్, లాలుప్రసాద్‌నాయక్,మేరావత్ సంతోష్‌నాయక్, బిక్కునాయక్, మంగ్యా, మత్రునాయక్, సూర్యనాయక్, మేగ్యనాయక్, చందర్‌నాయక్, శివరాంనాయక్, మట్యా, తుల్చానాయక్, మోతిలాల్, మున్నానాయక్, సోమ్లానాయక్, గోపాల్‌నాయక్, గాంగ్యనాయక్, గోప్యనాయక్, దుగ్రియా నాయక్, శివశంకర్‌నాయక్, నాన్కు, మారోనీ, చిట్టి, శాంతి, లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ , వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ధన్-ధాన్య కృషి యోజనతో రైతులు ఆర్థికంగా ఎదగాలి : జిల్లా వ్యవసాయాధికారి ఉష



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11): పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా వ్యవసాయాధికారి ఉష అన్నారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం, పప్పు ధాన్యాల మిషన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా వనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రారంభాన్ని అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ఆరేళ్ల పాటు కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాజ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి హరి మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త విజయ్‌కుమార్, ఏడీఏలు, మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన సీనియర్ అసిస్టెంట్

- జీవితాంతం ప్రజలకు సేవ చేస్తా
- పదవీ విరమణ పొందిన ప్రేమలతస్టీవెన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11): చేవెళ్ల పంచాయతీరాజ్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన ప్రేమలతస్టీవెన్ పదవీ విరమణ పొందారు. శుక్రవారం పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తోటి ఉద్యోగులు, బంధువులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై శాలువలు, పూలమాలలతో సన్మానించి ఆమెకు వీడ్కోలు పలికారు. ప్రేమలత శేషజీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని చర్చ్ ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.....ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమన్నారు. తాను ఉద్యోగానికి మాత్రమే విరమణ పొందానని, ప్రజలకు, బంధువులకు, స్నేహితులకు సేవ చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. జీవితాంతం పేదలకు తనవంతు సేవలు అందిస్తానని చెప్పారు. చేవెళ్ల ప్రజలు నా విధులకు ఎంతో సహకరించారని, చేవెళ్ల ప్రజలను ఎప్పుడు మరిచిపోలేనని తెలిపారు. ఇకానుంచి కుటుంబ సభ్యులతో పాటు మరిన్ని సేవ కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ డీపీఆర్వో బురాన్ ప్రభాకర్, నాయకులు పడాల ప్రభాకర్, మొకరం నర్సింలు, పాత్రికేయులు గోపాల్, రాకేష్, రాజశేఖర్, మధు, ప్రవీణ్, బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు ఉన్నారు.

# రేపు కలెక్టరేట్‌లో ప్రజావాణి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రద్దైన ప్రజావాణి తిరిగి సోమవారం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను హైకోర్టు వాయిదా వేయడంతో యథావిధిగా ఈనెల 13వ తేది ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదు దారులు విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

## బి.సి. హక్కుల సాధనకై ప్రతి ఒక్కరం ఉద్యమిద్దాం...



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : బి.సి. బిడ్డలారా హక్కుల సాధనకై ఉద్యమిద్దాం అని గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, బుద్దొలు బాబు, ఆదిత్య, శివముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని వారు మాట్లాడుతూ అసలు చట్ట పరిది ప్రకాశం రిజర్వేషన్ 50 శాతం (25శాతం వెనుకబడిన తరగతులకు, 15 శాతం హరిజనులకు, 10శాతం ఆదివాసులకు) మించకుండా ఉండాలన్న విషయాన్ని తుంగలో తొక్కి కన్ను కప్పి 26 సెప్టెంబర్ 2025 రోజున గవర్నమెంట్ ఆర్డర్ 9ని విడుదల చేయడంలో కీలక పాత్ర వహించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు జవాబు చెప్పాల్సిన భాద్యతను గుర్తు చేస్తూ 1991 నుండి ప్రస్తుత తరుణం వరకు ఎన్నో పర్యాయాలు చట్ట సవరణలు చేసిన రెండు జాతీయ పార్టీల ప్రజా పాలకులు రిజర్వేషన్ 50 శాతాన్ని సవరణ చేసి ముందుకు సాగక, 2011 సెన్సెస్‌తో పాటు కుల వర్గీకరణ చేయకుండా, 2025 రాష్ట్ర సర్వేలో సంబంధిత అనుకూల వ్యవహారాన్ని చేపట్టకపోవడం అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష ధోరణికి పరాకాష్టగా ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధులు వెనుక బడిన తరగతులకు చెందిన వారికి అశాభంగం కల్పించినందుకు పరిణామముగా వెంటనే తమ తమ పదవులకు రాజీనామాలు చేయాలని వెనుకబడిన బిడ్డలకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన అర్జున్ రావు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 11 ): మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును ఆమనగల్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జెడ్పిటిసి అభ్యర్థి పొనుగోటి అర్జున్ రావు కుటుంబ సభ్యులు శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసం లో అర్జున్ రావు కుటుంబ సభ్యులు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసినట్లు అర్జున్ రావు చెప్పారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తో పాటు మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చించడంతోపాటు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమనగల్లు జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉండడంతో మండలంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించినట్లు అర్జున్ రావు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిఆర్ఎస్ జండా ఎగిరేల ప్రతి కార్యకర్తను, నాయకులను కలుపుకొని సమన్వయంతో ముందుకు సాగాలని సూచించినట్లు అర్జున్ రావు వివరించారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

### ఆరుట్ల పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ దీప్తి ప్రియాంక



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని ఆరుట్ల పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ దీప్తి ప్రియాంక తల్లిదండ్రులకు సూచించారు. శనివారం ఆమె సూర్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. ఆరుట్ల పీహెచ్‌సీ కింద 2759 మంది చిన్నారులకు, 23 పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని తెలిపారు. నేటి నుండి 14 తేది వరకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని తెలిపారు. పోలియో వ్యాధి బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

# సీతాఫల్... మితాఫల్

- కూలీలకు ఉపాధి
- ప్రధాన రహదారులపై కూలీల విక్రయాలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అక్టోబర్ 11):** సీతాఫల్ వ్యాపారం కూలీలకు ఉపాధి లభిస్తుంది. సెప్టెంబర్ నుండి నవంబర్ సుమారు మూడు మాసాల వరకు తమకు ఉపాధి లభిస్తుందని పెద్దేముల్ మండలంలోని మారేపల్లితండా, రుక్మాపూర్, దుగ్గాపూర్, మన్‌సాన్ పల్లి, మదనంతపూర్, తట్టెపల్లి, బండమీదిపల్లి, చైతన్యనగర్,కొండాపూర్‌తో పాటు పలు గ్రామాల కూలీలు అంటున్నారు. ప్రస్తుతం ఉపాధి పనులు, వ్యసాయ పనులు లేక పూట గడువడం కష్టంగా ఉందని పలు గ్రామాల కూలీలు వాపోతున్నారు. తాండూర్ - హైద్రాబాద్, తాండూరు -సంగారెడ్డి, తాండూరు-జహిరాబాద్ ప్రధాన రహదారులతో పాటు రుక్మాపూర్ రైల్వే స్టేషన్ వద్ద కూలీలు సీతఫల్ కాయులు, పండ్లు పెట్టి విక్రయాలు చేస్తున్నారు. అంతేగాకుండా మరి కొంత మంది లింగంపల్లి, శంకర్‌పల్లి ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయాలు చేస్తున్నారు. వ్యాపారం సక్రమంగా జరిగితే రోజుకు రూ.500 నుండి రూ.1000 వరకు డబ్బులు వచ్చేదని, వ్యాపారం సక్రమంగా లేక పోతే కనీసం రోజుకు రూ.300 లు తగ్గడం లేదని అంటున్నారు. చైతన్య నగర్, కొండాపూర్, రుక్మాపూర్ గ్రామాలకు చెందిన కూలీలు ఉదయం పూట అడవులకు వెళ్లె సీతాఫల్ కాయలు తీసు కోచ్చి రుక్మాపూర్ రైల్లే స్టేషన్‌లో విక్రయాలు చేసుకోని కాలం గడుపుతున్నామని అంటున్నారు. ఓ గంప కాయలు విక్రయాలు చేస్తే రూ.200 నుండి రూ.250 వస్తున్నాయని, ఈ ఏడాది అనుకున్నంత సీతాఫల్ పంట కూడ లేదని చెబుతున్నారు. ప్రతి నిత్యం ఉదయం అడవులకు వెళ్లి కాయలు తీసుకోచ్చి మూడు నెలల పాటు విక్రయాలు చేయడం తప్పదని చెబుతున్నారు. కనీసం వ్యవసాయ పనులకు వెళ్లాలన్న కురిసిన భారీ వర్షాలకు పత్తి, కంది పంటలు కూడ దెబ్బతిన్నాయని చెబుతున్నారు. మరి కొంత మంది భర్తలు అడవులకు వెళ్లి సీతాఫల్ కాయలు తీసుకరాగ, భార్యలు ప్రధాన రహధారుల పక్కన కుర్చోని విక్రయాలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అడవులు తగ్గడంతో ఏటా సీతాఫల్ కాయలు కూడ తగ్గుతున్నాయని పలు గ్రామాల కూలీలు అంటున్నారు. ముఖ్యంగా పట్టణాలకు వెళ్లె ప్రయాణికులు ఎక్కువ సీతాఫల్ కాయులు, పండ్లు తీసుకెళ్లడంతో తమకు ఉపాధి లభిస్తుందని పలు గ్రామాల కూలీలు చెబుతున్నారు.





పెద్దేముల్ మండల తాండూరు- హైద్రాబాద్ రహదారిపై సీతాఫల్ కాయలు పెట్టుకోని విక్రయాలు చేస్తున్న దృశ్యం

# ఉదయాన్నే ఫీల్డ్‌లోకి కమిషనర్ !

- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
- ప్రజలతో నడుచుకుంటూ

**సమస్యలు విన్న వెంకట రెడ్డి**

**కీసర, మేజర్ న్యూస్(అక్టోబర్,11):** శుభ్రమైన దమ్మాయిగూడ - ఆరోగ్యవంతమైన దమ్మాయిగూడ అన్న లక్ష్యంతో మున్సిపాలిటీ కమిషనర్ ఎన్. వెంకట రెడ్డి శనివారం తెల్లవారుజాముననే ఫీల్డ్‌లోకి దిగి పారిశుద్ధ్య కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు.
ఉదయం 5 గంటలకే సిబ్బందిని వెంట తీసుకుని సాయి సురక్ష కాలనీ, ఖుషీ గార్డెన్, అయ్యప్ప కాలనీ తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పనులను సమీక్షించారు.

కాలనీ వార్డ్‌లలో చెత్త సేకరణ, రోడ్డు క్లీనింగ్ పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్న కమిషనర్, అవసరమైన చోట తక్షణ సూచనలు జారీ చేశారు. "ప్రజలకు ఆరోగ్యం ఇచ్చేది శుభ్రతే" అని కమిషనర్ పేర్కొంటూ, ప్రతి పారిశుద్ధ్య సిబ్బంది తమ పనిని బాధ్యతగా చేయాలని ఆదేశించారు.

ప్రజలతో నడుచుకుంటూ... సమస్యలు విన్న కమిషనర్

పర్యటన సందర్భంగా కాలనీల్లో నడుచుకుంటూ ప్రజలతో నేరుగా మాట్లాడిన కమిషనర్, డ్రైనేజ్ బ్లాక్‌లు, చెత్త సేకరణ ఆలస్యం, రోడ్డు దీపాల సమస్యలు వంటి అంశాలను ప్రజల నోట వినిపించారు.





"ఇలాంటి చిన్న సమస్యలే పెద్ద అసౌకర్యాలకు దారి తీస్తాయి... వెంటనే చర్యలు తీసుకుంటాం" అని కమిషనర్ హామీ ఇచ్చారు.

"శుభ్రమైన దమ్మాయిగూడ - ఆరోగ్యవంతమైన దమ్మాయిగూడ":

ప్రజల సహకారంతో మున్సిపాలిటీ మరింత శుభ్రత, ఆరోగ్యంలో ఆదర్శంగా నిలుస్తుందని కమిషనర్ ఎన్. వెంకట రెడ్డి తెలిపారు.
పారిశుద్ధ్యంపై ప్రజలు కూడా అవగాహనతో ముందుకు వస్తే, దమ్మాయిగూడ త్వరలోనే హైజినిక్ మోడల్ మున్సిపాలిటీగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# నేర రహిత సమాజం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి...

**ఎస్ఐ రమేష్ కుమార్**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11)**
నేర రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి కుల్కచర్ల మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలు లేని దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేరాల నియంత్రణ, పరిష్కారంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. దొంగతనాలు, చోరీలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ప్రమాదాలు ఇతరత్రా నేరాల అదుపుతో పాటు ఘటన జరిగిన తీరును గమనించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతున్నాయి అన్నారు. ప్రతి దుకాణ యజమానులు 15 రోజుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీస్ స్టేషన్ లో నివేదించాలన్నారు.



# రిజర్వేషన్‌ల పేరుతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

**బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వీ.రవీంద్రచారి**



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 11):** రిజర్వేషన్‌ల పేరుతో బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వీ.రవీంద్రచారి ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందని విమర్శించారు. న్యాయస్థానంలో నిలవని జీవోతో బీసీలను మభ్యపెట్టడం సమంజసం కాదన్నారు. బీసీ రిజర్వేషన్‌ల అంశాన్ని వాడుకొని ఎన్నికలను వాయిదా వేయాలనే కుట్ర జరిగిందన్నారు. బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# మద్యం షాప్‌లకు 23 దరఖాస్తులు

- 60కి చేరిన దరఖాస్తుల సంఖ్య



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11)ః** వికారాబాద్ జిల్లాలో 59 మద్యం షాప్‌లకు ఎక్సైజ్ అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. శనివారం 23 ధరఖాస్తులు రాగా మొత్తం ధరఖాస్తుల సంఖ్య 60కి చేరింది. ధరఖాస్తులకు ఈ నెల 18న చివరి తేది ఉండడంతో ధరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా గత సంవత్సరంతో పోల్చితే చాలా తగ్గినట్లు తెలుస్తుంది. గడువు ఇంకా వారం రోజులు మాత్రమే ఉండడంతో ధరఖాస్తులు సంఖ్య పెరుగుతాయా లేదా అనేది ఆసక్తి మారింది.

# అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి..

**డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**



బీసీ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11)**
ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో బీసీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో ఎన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వంతో కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, బాల్ రెడ్డి, చంద్రయ్య, అంబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి చేనేత ప్రదర్శన వేదికగా మారాలి : సబితా ఇంద్రారెడ్డి

**"చేనేత..హస్తకళా ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11): ఇంట్లో నుండే వ్యాపారం చేసుకునే మహిళలకు స్వయం ఉపాధి, వారికి ఈ వేదిక గొప్ప అవకాశం ఉంది మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు.
మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ మైత్రిపురంలో మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత..హస్తకళా ప్రదర్శన..అమ్మకాల కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...మహిళలు ఇంట్లో నుండే స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా బలపడాలి అని అన్నారు. చేనేత, హస్తకళల ప్రదర్శనలతో మహిళల ప్రతిభను సమాజం ముందుకు తీసుకురావడం చాలా మంచి ఆలోచన అని తెలిపారు. ఈ వేదిక మహిళలకు తమ ఉత్పత్తులను ప్రదర్శించడానికి, విక్రయించడానికి గొప్ప అవకాశంగా ఉపయోగపడుతుందిని సబితా రెడ్డి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, తిండి భూమేష్ గౌడ్, శీను నాయక్, సునీత బాలరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మైత్రిపురం మహిళా మండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బాలాపూర్ గ్రామానికి అదనపు బస్సుల సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి

**"మిదాని డిపో మేనేజర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు.. వినతిపత్రం సమర్పణ"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):బాలాపూర్ గ్రామ ప్రజల రాకపోకలకు అదనపు బస్సుల సౌకర్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శనివారం మిదాని డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బాలాపూర్ గ్రామం పరిధిలో బస్సుల కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులను తక్షణమే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు క్యారగారి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పాటి ఆంజనేయులు, ఎర్ర సురేందర్, జొన్నాడ సురేందర్, దొబ్బ రవి, బొర్ర రమేష్, బొర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యం





బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11): పాలిటెక్నిక్ కళాశాలలో హాస్టల్ విద్యార్థులకు ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సహకారంతో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..హాస్టల్‌లో విద్యార్థులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిన వెంటనే ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటు చేశాం. విద్యార్థుల అవసరాలను గుర్తించి సమయానుకూలంగా సహాయం అందించడం మా బాధ్యత అని తెలిపారు. అలాగే, బడంగ్‌పేట్ పరిధిలో డిగ్రీ కళాశాల కోసం మరో స్థలం కేటాయించేలా కృషి చేస్తాం అని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాంక్ ఛైర్మన్ బంగారి బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, పెద్దబావి బాబు, బద్దం రాము గౌడ్, జెల్ల రమేష్ గౌడ్, శివ కుమార్, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబాయ్‌పై అన్న కొడుకు కత్తులతో దాడి



మొయినాబాద్ మేజర్ న్యూస్. అక్టోబర్ 11 .... తాత సంపాదించిన 250 గజాల ప్లాట్ కోసం సొంత బాబాయి రామగళ్ళ శ్యామ్ (35) పై అన్న కొడుకు రామగళ్ళ ప్రసాద్ (28) వేట కొడవళ్లతో అత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో రామ గాళ్ల నందన్ రామగళ్ళ శ్రీకాంత్ రామగల శ్యామ్(35) లకు పౌల్ట్రీ ఫామ్ దగ్గర 250 గజాల స్థలం ఉంది అయితే ఆ స్థలం పెద్ద అన్న అయినా నందన్ మీకిద్దరి కి ఈ 250 గజాల స్థలంలో వాటా ఉండదు ఇది మొత్తం నా ఒక్కడిదేనని గత కొన్ని రోజులుగా అంటున్నాడు అయితే గ్రామంలోని పెద్దలందరూ మీ తండ్రి సంపాదించిన స్థలం కాబట్టి అందులో ముగ్గురు వాటా తీసుకోవాలని చెప్పారు అయినా నందన్ వినకుండా ఆ 250 గజాల స్థలం నా ఒక్కడిదే అంటూ సోమవారం ఉదయం నందన్ అతని భార్య సావిత్రి అతని కొడుకు ప్రసాద్ లు ఆ స్థలానికి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మిస్తున్నారు విషయం తెలుసుకున్న శ్యామ్ ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మిస్తున్న స్థలం దగ్గరికి వెళ్లి ఇందులో నా వాటా కూడా ఉంది మీరు ఒక్కరే ఫ్రీ కాస్ట్ వాళ్ళు ఎలా పెడతారు ఫ్రీ కాస్ట్ వాల్ పెట్టకూడదని వారిని ఆపే ప్రయత్నం చేశాడు అతడు మాట్లాడుతుండగా నే రామగళ్ళ ప్రసాద్ వేట కొడవలితో శ్యామ్ పై దాడి చేసి అతని చంపే ప్రయత్నం చేశాడు ప్రసాద్ చేసిన దాడిలో శ్యామ్ మెడ పై చాతి పై కుడి చేతి వేళ్లపై ఎడమ మనికట్టుకు కత్తిపోట్లు దిగాయి విషయం తెలుసుకున్న శ్యామ్ భార్య అనిత సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న గ్రామస్తుల సహాయంతో హుటాహుటిన ఆమె భార్య భర్తను మొయినాబాద్ సమీపంలోని భాస్కర ఆసుపత్రికి తరలించింది అక్కడ డాక్టర్లు చూసి అతని పరిస్థితి విషమించిందని నగరంలోని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు దాంతో హైదరాబాద్ నగరంలోని నాలా నగర్ సమీపంలోని ఓలివ్ ఆసుపత్రిలో చేర్పించారు అక్కడ డాక్టర్లు పరీక్షించి అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పారన్నారు రామగల శ్యాం భార్య అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దోషులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.

## అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత– కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11): మాడ్గుల మండలం అవురుపల్లి నుండి నల్లవారిపల్లి వెళ్ళు దారిలో శనివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. శనివారం తెల్లవారుజామున అవురుపల్లి శివారులో గస్తీ నిర్వహిస్తున్న మాడ్గుల పోలీసులకు నల్లవారిపల్లి దారిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న టిఎస్31టిఎ4526 నంబర్ గల ట్రాక్టర్‌ను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆయన వివరించారు.ఈ సందర్భంగా అనుమతి లేకుండ ఇసుకను తరలిస్తున్న నల్లవారిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పబ్బతి మల్లేష్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వేణుగోపాల్ తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి

- కాంగ్రెస్ నోముల గ్రామశాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్
- నోములలో రూ. 8లక్షలతో భూగర్భ డ్రైనేజి పనులు ప్రారంభం



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11) : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతోనే గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్షుడు పల్లాటి రవీందర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని నోముల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రూ. 8లక్షల డీఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహాయ సహకారాలతో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడ మల్లేష్, గ్రామ ఉపాధ్యక్షులు పల్లాటి భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లాటి జంగయ్య, గంట కృష్ణ, ఎండీ రియాజ్, పార్టీ సీనియర్ నాయకులు పాశం వెంకటేష్ గౌడ్, కందకట్ల జైపాల్ రెడ్డి, యంపల్ల తిరుమల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుడు మాదరమోని హరీష్, కసరమోని రాజేష్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నోముల ప్రాథమిక పాఠశాల 2000**



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11): మండల పరిధిలోని నోముల ప్రాథమిక పాఠశాలలో 2000-2001 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫొటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం, పాపిరెడ్డి, గాలయ్య, సంధ్యారాణి, చక్రపాణి, పూర్వ విద్యార్థులు రవణమ్మ, కల్పన, స్వాతి, ఉమ, రజిత, శ్రీనివాస్, విజయ్, కరుణాకర్, రజనీకాంత్, భాస్కర్, మహేష్, నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో నేడే బొడ్రాయి బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో...

● ఉదయం 7 గంటలకు పూజా కార్యక్రమం ●కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

**కీసర,మేజర్ న్యూస్ అక్టోబర్ 11):**
కీసర గ్రామంలో ఈఏటా మూడవ సంవత్సరం నిర్వహించే బొడ్రాయి బోనాల పండుగను ఆదివారం భక్తి శ్రద్ధలతో జరపనున్నారు. ఉదయం 7:00 గంటలకు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సమీపంలోని గ్రామ నడి బొడ్డున నాభి శీల బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కీసరగుట్ట దేవాలయ



చైర్మన్, పాలకమండలి సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ దేవాలయాల చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీ అధ్యక్షులు, నాయకులు, గ్రామ పెద్దలు, కుల పెద్దలు పాల్గొననున్నారు. పండుగ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుభ్రపరిచి, బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు దమ్మాయి గూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లను అద్భుతంగా పూర్తి చేశారు.గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.





**'శుభ్రత, భద్రతతో ఏర్పాట్లు పూర్తయ్యాయి' – కమిషనర్ వెంకట్ రెడ్డి:**



ఈ సందర్భంగా దమ్మాయి గూడ మున్సిపాలిటీ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "బొడ్రాయి బోనాల పండుగను శుభ్రత, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ భక్తి వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామంలోని అన్ని అమ్మవార్ల ఆలయాల వద్ద కూడా ఏర్పాట్లు పూర్తి చేశాం," అని తెలిపారు. భక్తులు, గ్రామస్థులు అందరూ పండుగను ప్రశాంతంగా, సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

# నేటి నుండి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాలు...

● 12 నుండి 14 వరకు మూడు రోజులు కొనసాగనున్న వార్షికోత్సవాలు...
● బ్రహ్మోత్సవాల ఏర్పాటు పూర్తి...

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 11).** పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి(ఈ నెల 12 నుండి 14 వరకు) నుండి మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు ఆలయ ధర్మకర్త, నిర్వాహకులు ఎదిరే కృష్ణ తెలిపారు.
**ఆదివారం తేది :** 12-10-2025 మృగశిర నక్షత్రము నుండి ఆశ్వీయుజ అష్టమి మంగళవారం తేది: 14-10-2025 పునర్వసు నక్షత్రము వరకు యాదాద్రి విశ్రాంత ప్రధానార్చకులు శ్రీమాన్ కారంపూడి నర్సింహ్మాచార్యులు ఆధ్వర్యములో మరియు అరుణ్ కుమారాచార్యులు గారి యాజ్ఞికంలో మరియు సిద్దాంతి పార్ధసారథి గారి పర్యవేక్షణలో పంచారాత్ర ఆగమ సిద్ధాంతానుసారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు గౌరవ అతిథులగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరుతున్నట్లు పేర్కొన్నారు.

**పూజా కార్యక్రమముల వివరాలు :**
**మొదటి రోజు:** 12-10-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు వేదస్వస్తి, యాగశాల ప్రవేశం, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, దీక్షా ధారణ, ఋత్విక్కరణము, మృత్సంగ్రహణం, అంకురార్పణ, అఖండ



పరిగి పట్టణంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి.

దీపారాధన, అగ్ని ప్రతిష్ఠ, హెూమం, ధ్వజారోహణం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగము. సాయంకాలం 5-00 గంటలకు వేద స్వస్తి, ద్వారతోరణపూజ, హెూమం, భేరీ పూజ, దేవతాహ్వానం, నివేదన, తీర్థప్రసాద వినియోగం.
**రెండవ రోజు:** 13-10-2025 సోమవారం ఉదయం 8-30 గంటలకు వేద స్వస్తి, హెూమం, నవకలశ స్నపనం, మూల ఉత్సవ మూర్తులకు అభిషేకం, కృష్ణావతార అలంకారం, బలి హరణం, తీర్థ ప్రసాద వితరణ.
**సాయంకాలం :** వేదస్వస్తి, నిత్య హెూమం, ద్వారతోరణ పూజలు, మూల మంత్ర పారాయణం, బలిహరణం, నివేదన, తీర్థప్రసాద వితరణ.
మూడవ రోజు: 14-10-2025 మంగళవారం



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం.

ఉదయం 8-30 గం?లకు నిత్య హెూమం, ఉ 10-30 ని౹౹లకు మహాపూర్ణాహుతి, అవబృతం (చక్రస్నానం), ఉ 11-30 ని౹౹లకు లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవం, నివేదన, తీర్థ ప్రసాద వినియోగం, మధ్యాహ్నం 1-00 గం?లకు అన్నదాన కార్యక్రమం, పండిత సన్మానం, **ఆశీర్వచనం.సాయంకాలం :** 4-30 ని?లకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగింపు ముగుస్తాయని తెలిపారు.
భక్తులు ఇట్టి మహోత్తర కళ్యాణంలో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహాన్ని పొంది తరించవలసిందిగా ఆలయ ధర్మ కర్త, నిర్వాహకులు కోరారు.

## హైకోర్టు స్టేకు నిరసనగా 14న రాష్ట్ర బంద్

● బీసీ సేన విద్యార్థి సంఘం పిలుపు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 11):**



బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేకు నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర బంద్ చేపట్టాలని బీసీ సేన విద్యార్థి సంఘం ప్రకటించింది. మేడ్చల్ పట్టణంలో మీడియాతో మాట్లాడిన బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ, "రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం. ఎవ్వరూ మనోధైర్యం కోల్పోవద్దు, ఆవేశపడకండి" అని పిలుపునిచ్చారు. హైకోర్టు స్టే నిర్ణయం బీసీ సమాజంలో నిరాశ కలిగించిందని, దానికి వ్యతిరేకంగా అన్ని బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు కలసి బంద్ విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మిలియన్ మార్చ్ తరహాలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు చేపట్టనున్నట్లు తెలిపారు. "బీసీల సత్తా దేశానికి చూపించే సమయం వచ్చింది" అని అరుణ్ యాదవ్ అన్నారు.

## 10వ తరగతి పరీక్ష పత్రాల వేలం

● అక్టోబర్ 13న రద్దీ వ్యాపారులు సీల్డ్ కోటేషన్లు సమర్పించాలి : డీఈఓ ఐ.విజయకుమారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 11):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన 10వ తరగతి మార్చి, జూన్ 2023-24 విద్యాసంవత్సర ప్రభుత్వ పరీక్ష పత్రాలు (ఫస్ట్ సెట్, సెకండ్ సెట్) వేలం వేయనున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారిణి (డీఈఓ) ఐ.విజయ కుమారి తెలిపారు.



వేలంలో పాల్గొనదలచిన రద్దీ(స్క్రాఫ్) వ్యాపారులు 10 వేల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్‌ను "జిల్లా విద్యా శాఖాధికారి, మేడ్చల్ మల్కాజి గిరి" పేరుతో తీసుకోవాలని సూచించారు. తమ తమ రేట్ల వివరాలతో కూడిన సీల్డ్ కోటేషన్ను ఈ నెల 13వ తేదీ ఉదయం 2 గంటల నుంచి సాయంత్రం 3 గంటల లోపు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండర్లు తెరవ నున్నట్లు డీఈఓ విజయకుమారి పేర్కొన్నారు.

## జాతీయ రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలి : భాస్కర్ యాదవ్

● ట్రాఫిక్ సిఐకి వినతిపత్రం సమర్పణ



**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 11):**
దేశంలోనే అతిపెద్ద జాతీయ రహదారి అయిన ఎన్‌హెచ్-44 విస్తరణ పనులు నెమ్మదిగా సాగుతుం డటంతో రహదారి గుంతల మయంగా మారిందని మేడ్చల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ అన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో రహదారి దెబ్బతిని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున హైవేపై గుంతలను పూడ్చి, పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్య ంలో ట్రాఫిక్ సిఐకి వినతిపత్రం అందజేసినట్లు భాస్కర్ యాదవ్ తెలిపారు.

# లాక్ విరగగొట్టి బంగారం, వెండి వస్తువులు, నగదు చోరీ

● దత్తాత్రేయ కాలనీ, నాగారం వద్ద ఘటన ● కీసర పోలీసులు కేసు నమోదు









**కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం దత్తాత్రేయ కాలనీలో దొంగతనం జరిగింది. ఈ ఘటనపై గృహ యజమాని బొట్టు విశాల్ రాజీవ్ (33) ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేశారు.

శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,... ఫిర్యాదుదారు విశాల్ రాజీవ్, ముదిరాజ్ కులానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి. కీసర మండలం దత్తాత్రేయ కాలనీ, నాగారం ప్రాంతంలోని హౌస్ నంబర్ 3-35/18లో నివసిస్తున్నాడు. తన సోదరి ఇంటి వేడుకల నిమిత్తం అక్టోబర్ 7వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ఇంటిని తాళం వేసి బయలుదేరినట్లు తెలిపాడు.

అక్టోబర్ 10న మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తలుపు తాళం విరిగిపోయి ఉండటాన్ని గమనించాడు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండటంతో పాటు, అల్మిరా తెరిచి ఉండటాన్ని గుర్తించాడు. అందులో ఉన్న 2½ తులాల బంగారు ఉంగరాలు, కుంకుమ భరిణె, వెండి బౌల్ వంటి 4 తులాల వెండి వస్తువులు, కొంత నగదు దొంగిలించబడినట్లు తెలిపాడు.

ఈ మేరకు కీసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి అంజనేయులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి FIR నంబర్ 768/2025గా BNSS సెక్షన్లు 331(4), 305 కింద కేసు నమోదు అయింది.

దర్యాప్తు బాధ్యతలను సబ్ ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేష్ చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చోరీ ఘటన 07-10-2025 నుండి 10-10-2025 మధ్యకాలంలో చోటుచేసుకున్నట్లు తేలింది.

మొత్తం రూ.50 వేల విలువైన బంగారం, వెండి వస్తువులు, నగదు చోరీకి గురైనట్లు అంచనా. కేసు దర్యాప్తు కొనసాగుతోందని కీసర పోలీసులు తెలిపారు.

# గవర్నర్ బిల్లు ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు

- బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదెవరు..?
- బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నదెవరు..?
- బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరీ యుగంధర్ గౌడ్



**కందుకూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):**
కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని, బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్ అభిప్రాయ పడ్డారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సమర్ధవంతంగా నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేసిన నేరమా..? అని బిజెపి బిఆర్ఎస్ పార్టీలను యుగందర్ గౌడ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్సుపై ఇప్పటిదాకా గవర్నర్ సంతకం పెట్టకుండా తాత్సారం చేస్తే, విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయని, ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ అనడం సిగ్గుచేటన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నదెవరో..బీసీలను రాజకీయంగా వాడుకుంటున్నదెవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానంటే బిజెపి, టిఆర్ఎస్ పార్టీల నాయకులకు కడుపు మండుతోందన్నారు. ఇకనైనా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు డ్రామాలు ఆపి బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని యుగేందర్ హితవు పలికారు.

# నారాయణ పాఠశాలలో మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 11):** షాద్‌నగర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం ఆరవ తరగతి విద్యార్థిని సాంస్కృతిక నృత్యంతో అందరినీ ఆకట్టుకుంది. అనంతరం మహబూబ్ నగర్ జోనల్ లెవల్‌లోని వనపర్తి, షాద్‌నగర్ పాఠశాలలకు చెందిన 6 నుండి 9వ తరగతి విద్యార్థుల మధ్య మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ జరిగింది. ఇందులో విద్యార్థులు పోటాపోటీగా తాము ఎంచుకున్న అంశాలపై అనర్గళంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో మనోహర్ హాజరై మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తితో పాటుగా ఆత్మవిశ్వాసం, భావ వ్యక్తీకరణ నైపుణ్యం, సమయపా లన వంటి అంశాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పాఠశాలల నిర్వాహకులు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చురుకుతనాన్ని పెంపొందించాల ని ఆకాక్షించారు. మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతుల వారిగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ స్కూల్ జి.ఎం గోపాల్‌రెడ్డి, డీజిఎం వెంకటరమణా రెడ్డి, ఏజిఎం వెంకట్ రెడ్డి, జ్యూరీ సభ్యులు శ్రీకాంత్, మశ్చందర్, స్వాతి, గౌతమి, రీజనల్ డైరక్టర్ అనిల్ కుమార్, హెచ్‌ఆర్ సతీష్, కో ఆర్డినేటర్ నితిన్‌కుమార్, ప్రిన్సిపల్ మాధవి, ఏవో శ్రీధర్, అకాడమిక్ డీన్ అనురాధ , సాఫ్ట్ స్కిల్ బృందం, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్"షాకు"ఎద్దు మృతి...



**పూడూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):** పూడూర్ మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై ఓ ఎద్దు మృతి చెందింది. శనివారం మేత మేస్తున్న ఎద్దుపై లూస్‌గా ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో కాడెద్దు అక్కడికక్కడ మృతి చెందినట్లు బాధితుడు ఫయాజ్ తెలిపారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఓ మూగ జీవి బలైందని ఆవేదన వ్యక్తం చేశారు.తన జీవనాధారమైన ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నిరయ్యారు. సుమారు లక్ష వరకు విలువ చేసే ఎద్దు మృతి చెందడంతో రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని విద్యుత్ అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

## కాగ్నానది నుండి యథేచ్ఛగా ఇసుక తరలింపు

- నంబర్ ప్లేటులేని ట్రాక్టర్‌తో రవాణా...
- పోలీసులను చూసి ట్రాక్టర్ ను వదిలేసి పారిపోయిన డ్రైవర్



**యాలాల మేజర్ న్యూస్: (అక్టోబర్11)**
ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కాగ్నానది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పోశకాహార ప్రాముఖ్యతను తల్లులు, గర్భిణీలంతా గుర్తించాలి

● నర్సప్పగూడ అండన్‌వాడీ కేంద్రంలో పోశణ అభియాన్ కార్యక్రమం ● ముఖ్య అతిధిగా హాజరై తల్లులు, గర్భిణీలకు పోశకాహార విలువలపై అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి



పోశకాహార ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి

**నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11) :**
పోశకాహార ప్రాముఖ్యతను గర్భిణీలు, తల్లులంతా గుర్తించాలని నందిగామ మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి కోరారు. పోశకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో తమ ఆరోగ్యంతో పాటు తమ పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, సౌభాగ్యల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి ముఖ్య అతిధిగా హాజరుకాగా గ్రామానికి చెందిన గర్భిణీలు, తల్లులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ గర్భినీలు, తల్లులంతా పోశక విలువలు కలిగిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. పోశకాహారంతో తమ చిన్నారుల్లో రోగనిరోదక శక్తి పెరిగి వ్యాధుల బారినపడకుండ నిలువరించవచ్చని తెలిపారు. తల్లులు, గర్భిణీలు సమతుల ఆహారం తీసుకొని తమ బిడ్డల ఆరోగ్య ఎదుగుదలకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణీలు, చిన్నారుల తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్




**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 11)** కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలను నిర్వహించినట్లే నిర్వహించి బీసీలను మోసం చేసిందని బిజెపి కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజేపీ కార్యాలయంలో మండలం అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ ఆడుతున్నటువంటి డ్రామాను నిర్వహిస్తూ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. శాస్త్రీయంగా రాజ్యాంగ బద్ధంగా జీవో 9 ఏర్పాటు చేసి ఉంటే నేడు హైకోర్టు స్టే ఇచ్చేది కాదని హైకోర్టు స్టే ఇచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం కంగుతిని ఆ యొక్క బురధను భారతీయ జనతా పార్టీపై నెట్టేయాలని చూస్తుందన్నారు. అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలుపలేదా ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు... జీవో 9 లో మీరు ట్రిపుల్ టెస్ట్ ని పాటించి ఉంటే స్టే వచ్చేదా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. అంతేకాక చట్టబద్ధంగా మార్గదర్శకాలు పాటించకుండా మీరు స్థానిక సంస్థల ఎన్నికలను జరపాలనుకోవడం, ఆ తర్వాత దానిపై స్టే రావడం ఇదంతా కాంగ్రెస్ చేయించిన కుట్రలోనే భాగమని ఈ సందర్భంగా వారు అన్నారు ఇప్పటికైనా కామారెడ్డి డిక్లరేషన్లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎవరికి ఎంతో వాళ్ళకంతా అని ఆనాడు చెప్పలేదా శాస్త్రీయంగా రాజ్యాంగబద్ధంగా అమలు పరిచి 9 షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. యధావిధిగా 42 శాతంతో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో ప్రజల మధ్య కెళ్ళి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్ర లింగం, గాదె మల్లేష్, శ్రీశైలం, బిజెపి ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, ఉపాధ్యాక్షులు వెన్నచేడు రాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి బైకాడి వెంకటేష్, వెంకట్ రాములు, వడ్డే చెన్నయ్య, శివని చంద్రమౌళి, నరేష్, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు

- పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎల్లంపేట కమిషనర్ స్వామి నాయక్





**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 11):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ సూచించారు. పోలియో చుక్కల పంపిణీపై అవగాహన సమావేశాన్ని ఆయన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.

సమావేశంలో కమిషనర్ స్వామి నాయక్ మాట్లాడుతూ,.. "పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలి. ప్రతి తల్లిదండ్రి తమ చిన్నారుల ఆరోగ్య రక్షణలో బాధ్యతగా వ్యవహరించాలి" అని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్న ఈ సమావేశంలో, ఈ నెల 12న ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వార్డ్ కార్యాలయంలో కావలసిన సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా డప్పు చాటింపు నిర్వహించి ప్రజలకు సమాచారం అందించాలి అని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో కేంద్రాలు తెరిచి ఉంటాయి. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కమిషనర్ కోరారు.

ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని కమిషనర్ స్వామి నాయక్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, బస్సు డిపోలు, వార్డ్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయబడనున్నాయి అని తెలిపారు.

# జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే

- దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- బ్యాగరీ ఆశప్ప ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎంఆర్
- అన్నం పరబ్రహ్మ స్వరూపం





**యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 11)** తాండూరు నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన రెండవ భద్రాదిగా పిలువబడే జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం మాదిరిగానే జుంటుపల్లి గ్రామనికి చెందిన బ్యాగరీ ఆశప్ప కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే శ్రీసీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఈ సందర్బంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందించారు, ఈకార్యక్రమంలో ఆలయ దేవాదాయ శాఖ మేనేజర్ రాజేందర్ రెడ్డి తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, తాండూరు బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్,భీమయ్య,అక్బర్ బాబా,హన్మంత్ ముదిరాజ్ ఏఎంసీ డైరెక్టర్ మొగులప్ప, రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం జుంటుపల్లి విజయ్ కుమార్,పగిడిపల్లి డప్పు నర్సిములు,నగేష్ తదితరులు పాల్గొన్నారు,



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- కమిషనర్ చంద్రశేఖర్ సూచన




**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 11):** ప్రజలు ఉచిత వైద్య శిబిరాల ద్వారా లభించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్ సూచించారు. శనివారం ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఆర్‌వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మజీద్‌పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 379 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 73 మందిని ఆర్‌వీఎం ఆసుపత్రికి రిఫర్ చేశారు. అవసరమై న మందులను రోగులకు ఉచితంగా అందజేశారు.తరువాత బాలికా దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి బాలికల విద్య ప్రాముఖ్యత, సమాన హక్కులు, భవిష్యత్తులో వారి పాత్ర గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా మ్ ఆఫీసర్ డాక్టర్ కె. అనిత, ఆర్‌వీఎం హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మంచి నీళ్ల లక్ష్మణ్, వైద్యులు, విద్యార్థులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## మైనంపల్లి, నక్క ప్రభాకర్ గౌడ్‌లను కలిసిన ఎంసీపల్లి, అలియాబాద్‌ల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**శామీర్ పేట, మేజర్ న్యూస్(అక్టోబర్ 11)** అలియాబాద్,మూడు చింతలపల్లి మున్సిపాలిటీల నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్ శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పార్టీ అభివృద్ధికి పాడ్పడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బట్ట బాల నరసింహ,నల్ల బల్వంత్ రెడ్డి,నల్ల ప్రభాకర్ రెడ్డి,వెంకటగిరి ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




**శామీర్ పేట,మేజర్ న్యూస్(అక్టోబర్11)**

మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శుక్రవారం కమిషనర్ చంద్రశేఖర్ అధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శక పాలన కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ప్రభుత్వ కార్యాలయం నుండి ఏదైనా సమాచారం కావాలంటే రూ. 10 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లోగా పూర్తి సమాచారం ఇస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, బిల్ కలెక్టర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్స్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.